క్లుప్తంగా...

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

అఫ్జల్‌గంజ్: 11 కేవీ సుల్తాన్‌బజార్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని కొకొండ కాంప్లెక్స్, హస్మత్‌గంజ్, సుల్తాన్‌బజార్, కందస్వామి లైన్, టెలిఫోన్ క్వార్టర్స్, హెచ్‌వీఎస్ స్కూల్ లైన్ తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే 11 కేవీ ప్రభాత్, గణేష్ ఆలయం విద్యుత్ ఫీడర్ల పరిధిలోని కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎంసీహెచ్ క్వార్టర్స్, సంఘం హోటల్ లైన్, ఏకే భవన్, అరాస్‌పేట, నింబోలి అడ్డా, మోతి మార్కెట్, మర్వాడి కాలేజ్ లైన్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరాఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

సేవలకు గుర్తింపే అవార్డులు

గోల్కొండ: గోల్కొండ ఏరియా ఆస్పత్రి నగరంలోని ఏరియా ఆస్పత్రుల్లో అత్యుత్తమ ఆస్పత్రిగా సేవలందిస్తుందని తెలంగాణ వైద్య విధానం పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజర్ హుల్లాకు ఉత్తమ ఆస్పత్రికి గాను అవార్డు అందజేశారు. ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ ఖాజా రహువుద్దీన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున్, ఏఓ డాక్టర్ శ్రీనివాస్‌రావు, యూనుస్ పర్వేజ్ తదితరులున్నారు.

గిరిజనులకు సముచిత ప్రాధాన్యమివ్వాలి

గన్‌ఫౌండ్రీ: రాబోయే సాధారణ ఎన్నికల్లో జనాభా దమాషా ప్రకారం గిరిజనులకు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలని గిరిజన సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సైఫాబాద్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా నేటికి గిరిజనులలోని అనేక తెగల వారికి రాజకీయ అవకాశం కలగలేదన్నారు. గిరిజన నాయకులు కర్ర మోహన్, బీంరావ్ నాయక్, డి.రవి కుమార్ రాథోడ్, వసంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో ఎస్‌బీఐ



లక్డీకాపూల్: స్టేట్ బ్యాంక్ ఇండియ (ఎస్‌బీఐ) అనేక ఒడిదుగులను ఎదుర్కొని ప్రస్తుతం లాభాల బాటలో పయణిస్తుందని హైదరాబాద్ సర్కిల్ సీజీఎం రాజేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్‌లో వెల్లడించారన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తమ బ్యాంక్ ముందంజలో ఉందన్నారు. ముఖ్యంగా ముద్ర వంటి క్రెడిట్ క్యాంప్‌లను నిర్వహించడంలో ఎస్‌బీఐ తన ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజరు దేబాషిష్ మిత్ర, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల పనితీరు భేష్

గోల్కొండ: గోల్కొండ కోటలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ, టోలిచౌకి తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాదారులకు, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసులు చేసిన పనితీరు అందరిచే శభాష్ అనిపించుకుంది. గోల్కొండ ఫతే దర్వాజ, బంజారా దర్వాజల వద్ద వాహనాదారులకు ట్రాఫిక్ పోలీసులు సరైన సూచనలు, సలహాలు ఇచ్చి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నారు. అదే విధంగా కోటకు వచ్చిన వీఐపీల వాహనాలను సైతం వారి వారికి కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో పంపించి వీఐపీలు ఎటువంటి గందరగోళానికి గురికాకుండా చూశారు.

ప్రతి ఒక్కరిలో పోటీతత్వం ఉండాలి

గోల్కొండ: ప్రతి ఒక్కరిలో పోటీతత్వం ఉండాలని గ్లెండల్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ మినూసలుజా అన్నారు. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా కార్యాలయ సిబ్బందికి నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఆమె మంగళవారం బహుమతులు అందజేశారు. అడ్మిన్ విభాగానికి చెందిన డి.శ్రీకాంత్‌చారి పెయింటింగ్ పోటీల్లో ప్రతిభకనబరిచినందుకు ఆమె ఆయనకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

మేరా భారత్ మహాన్

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యాపార, వాణిజ్య కేంద్రాలు, ఇతర సంస్థల కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయా చోట్ల జరిగిన వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరై త్రివర్ణ పతాకానికి వందన సమర్పణ చేశారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



జాతీయ జెండాను ఎగరవేసిన రాష్ట్ర బీజేపీ కార్యాలయ కో ఆర్డినేటర్ గోపాల్జీ తదితరులు

రిలయన్స్ హైటెక్ స్కూల్‌లో..

అబిడ్స్‌లో.. ఆశీష్‌కుమార్‌యాదవ్

అనురాగ్ హుమెన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో..



సిటీ సీనియర్ సిటిజన్ కమిటీ ఆధ్వర్యంలో..



ఫస్ట్ లాన్సర్‌లోని ఆక్స్‌ఫర్డ్ మిషన్ హైస్కూల్‌లో..



వైష్ణవి వనస్థలి స్కూల్‌లో.. స్కూల్ చైర్మన్ అంకిరెడ్డి



గోషామహల్‌లో.. బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్



చిన్నారులతో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



వాటర్‌వర్క్స్ ఎస్సీ, ఎస్టీ కార్యాలయంలో..



వేడుకల్లో మెట్టు సాయికుమార్ తదితరులు



మెథడిస్ట్ ఇంజనీరింగ్ కళాశాలలో..



వేడుకల్లో పురుషోత్తమ్‌రావు, ముఖేష్‌సింగ్



వేడుకల్లో ఎమ్మెల్యే రాజాసింగ్, పాండుయాదవ్



హెచ్చార్సీలో.. కమిషన్ కార్యదర్శి డీఆర్.గార్గ్



కోఠి డీఎంహెచ్‌ఎస్‌లో..



ఉస్మానియా మెడికల్ కళాశాలలో..



నాంపల్‌నగర్‌లో.. ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్



వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..



శృంగరుషి స్కూల్‌లో..



మహేష్‌నగర్‌లో.. అమర్‌సింగ్ తదితరులు



అబిడ్స్ సెయింట్ జార్జ్ బాలికల స్కూల్‌లో..



పబ్లిక్‌గార్డెన్స్‌లో..ఉద్యానవన శాఖ జేడీ సరోజినీదేవి



లాల్‌దర్వాజా మోడ్ వద్ద..



చార్మినార్ వద్ద.. ఉమామహేంద్ర, నాగ్‌నాథ్ మాశెట్టి



కోట్లాఆలిజాలో.. ప్యారసాని వెంకటేశ్



కార్వాన్‌లో.. బీఆర్ఎస్ నాయకులు జీవన్‌సింగ్, భాస్కర్ తదితరులు



గుడిమల్కాపూర్‌లో.. బీజేపీ నాయకుడు అమర్‌సింగ్



గురు నానక్ స్కూల్‌లో..



అంబికానగర్‌లో..



గౌలిపురా: పటేల్‌నగర్‌లో..



సిటీ సివిల్ కోర్టులో..



ఆసీఫ్‌నగర్ హుడా కాలనీలో..



యాకుత్‌పురాలో ..



డీఆర్‌డీఓలో..



నూర్‌ఖాన్‌బజార్‌లో ..



జంగమ్మెట్‌లో..



ఉస్మానియా ఆస్పత్రిలో..



అవర్ హోమ్ స్కూల్‌లో..

పురానాపూల్ చౌరస్తాలో.. రాజేందర్ పర్షాద్ జైస్వాల్

వేడుకల్లో విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ మోహన్ కందా

వేడుకల్లో.. మిత్రకృష్ణ, నరహరి చారి తదితరులు

ఎల్‌బీ స్టేడియంలో శాట్స్ చైర్మన్ ఆంజనేయ గౌడ్



కోవా బేలాలో..

లంగర్‌హౌస్‌లో..

వేడుకల్లో పుస్తె శ్రీకాంత్, ఇలియాజ్ ఖురేషి

దారుషిఫాలో..

విద్యాశ్రీ హై స్కూల్‌ల్లో ..